# డా॥ ఎపిజె అబ్దుల్ కలాం

భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా చేయాలని కలలు కని,
వాటిని నిజం చేయడానికి కృషిచేసిన మహనీయుడు

## ఆచార్య కూతాటి వెంకట రెడ్డి

ఎమెస్కో

# విషయసూచిక


| | | |
|---|---|---|
| | ముందు మాట | 7 |
| | స్పందన | 11 |
| | నివేదన | 12 |
| | ఆచార్యదేవో భవ | 15 |
| 1. | కలాం జీవిత విశిష్టత | 17 |
| 2. | అబ్దుల్ కలాం బాల్యం – విద్యాభ్యాసం | 28 |
| 3. | శాస్త్రవేత్తగా కలాం | 43 |
| 4. | అభివృద్ధి ప్రక్రియలో మౌలిక ఉత్పాదకాలు | 54 |
| 5. | అభివృద్ధి ప్రక్రియలో ఖనిజసంపద | 63 |
| 6. | గ్రామాల స్థితిగతులు మెరుగు పరచడానికి డా॥ కలాం పథకం | 69 |
| 7. | అందరికీ ఆరోగ్యం | 75 |
| 8. | భారత దేశ సమగ్ర అభివృద్ధికి | 85 |
| 9. | డా॥ అబ్దుల్ కలాం సూక్తులు | 98 |

# 1. కలాం జీవిత విశిష్టత

డా॥ కలామ్ ఒక విశిష్ట వ్యక్తి. చిన్ననాటి నుండి శాకాహారిగా మారాడు. బ్రహ్మచారి జీవితం తనకు నచ్చింది. ఇస్లాం ప్రకారమైతే ప్రతి ముస్లిమూ పెళ్లి చేసుకోవాలి. వివాహం ఎందుకు చేసుకోలేదని అడిగినపుడెల్లా డా॥ కలాం జవాబు "మా కుటుంబం అయిదుగురు పిల్లలతో ఒక పెద్ద ఉమ్మడి కుటుంబం. నేను పెండ్లి చేసుకోకపోయినంత మాత్రాన కుటుంబానికి నష్టం లేదు" అనేవారు.

డా॥ కలాం తాను పెండ్లి చేసుకోకపోవడాన్ని సమర్థిస్తూ యింకొక మాట అంటారు "ప్రజలు తమ భార్యా బిడ్డలకు, వారి పిల్లలకు ఆస్తులు సంపాదించి పెట్టడానికి కొందరు అవినీతి పరులవుతున్నారు" అంటూ ఒక వాస్తవాన్ని దృఢీకరించారు.

డా॥ కలాం తన స్వీయచరిత్రలో యిలా తెలియ జేశారు – "ఉదయం నాలుగు గంటలకు మా అమ్మ నన్ను నిద్రలేపేది. అప్పుడు స్నానం చేసి లెక్కలు ట్యూషన్‌కి



కలాం వారి కుటుంబ సభ్యులతో కలసి ఉంటున్న దృశ్యం